క్లుప్తంగా

వైఎస్సార్‌కు ఘన నివాళి



భట్టిప్రోలు: స్థానిక రైల్వేగేట్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్, రేపల్లె మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ టి. ఉదయభాస్కరి, వైస్ ఎంపీపీ కొతరపు పిచ్చయ్యశాస్త్రి, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ పడమట శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ గుమ్మడి సాంబశివరావు, మాజీ జెడ్పీటీసీ తూనుగుంట్ల శ్రీధర్, ఎంపీటీసీ వాకా వెంకట నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

■ **బీసీ వసతి గృహంలో అన్నదానం**

కర్లపాలెం: ఎంపీపీ యారం వనజ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కర్లపాలెం బీసీ బాలుర వసతి గృహంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు అన్నదానం చేశారు. జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి మందపాటి పరమానందకుమార్, పేరాల వెంకటసురేష్ పాల్గొన్నారు.



■ **నిజాంపట్నం:** నిజాంపట్నంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ మోపిదేవి హరనాథబాబు రాజశేఖరరెడ్డి విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, మోపిదేవి శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాజర్‌ఖాన్ పాల్గొన్నారు.

■ **బాపట్ల అర్బన్ :** పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ రాజేష్ వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో నక్కల రాంబాబు, దండు రెనుక, శంకర్ రెడ్డి, షేక్, బాజీ తాజుదిన్, రషీద్, మైనారిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

■ **భట్టిప్రోలు:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటనికి నివాళులర్పించారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి వైఎస్సార్

- ఘనంగా మహానేతకు నివాళులు
- వాడ వాడలా వర్ధంతి కార్యక్రమాలు



నగరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ మోపిదేవి



దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, చేతి కర్ర అందిస్తున్న ఎమ్మెల్యే కోన రఘుపతి



పిట్టువారిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళుర్పిస్తున్న యేట్ర అశ్వినిరెడ్డి, నాయకులు

కర్లపాలెం: పేదల అభ్యున్నతికి దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి సంక్షేమ సారథిగా నిలిచారని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. వైఎస్సార్ 14వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు దొంతిబోయిన సీతారామిరెడ్డి ఆధ్వర్యంలో కర్లపాలెం ఐ లాండ్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కర్లపాలెం సర్పంచ్ నక్కా లలితకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైఎస్సార్ పరిపాలన కాలం రాష్ట్రానికి స్వర్ణయుగం అని ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు వ్యవసాయ రంగానికి మహానేత అధిక ప్రాధాన్యం ఇచ్చారని గుర్తుచేశారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశారని చెప్పారు. ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తండ్రి ఆశయాలే స్ఫూర్తిగా పరిపాలన కొనసాగిస్తున్నారని కొనియాడారు. జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాగిత బుల్లియ్య పాల్గొన్నారు.

■ **పిట్టలవానిపాలెం:** మండల కేంద్రంలోని మహానేత వైఎస్సార్ విగ్రహానికి బాపట్ల ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు, చేబ్రోలు కృపానందం, పార్టీ రాష్ట్ర నాయకులు మండే విజయ్‌కుమార్, వాలి శివారెడ్డి, పిట్టలవానిపాలెం పార్టీ అధ్యక్షుడు పులుగు శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ బొలగాని అరుణకుమారి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అల్లూరు శివారు రెడ్లపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వాలి వెంకట శివారెడ్డి, అల్లూరు పీఏసీఎస్ సభ్యుడు అక్కల రాజారెడ్డి, నాయకులు నివాళులర్పించారు. భవనంవారిపాలెంలోఎంపీటీసీ దొంతిరెడ్డి సింధు, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు మద్దికర ఝాన్సీలక్ష్మి, వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దికర ధనగోవిందరెడ్డి, దొంతిరెడ్డి కోటిరెడ్డి ఉన్నారు. పిట్టువారిపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్, బాపట్ల వైఎస్సార్ సీపీ మహిళా అధ్యక్షురాలు యేట్ర అశ్విని రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

■ **రేపల్లె రూరల్:** మండలంలోని పేటేరు, కారుమూరు, అరవపల్లి, నల్లూరుపాలెం తదితర గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు.ఈ కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మండలి అంజయ్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

■ **నగరం:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పలు సంక్షేమ పథకాలతో ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మహా నేత వైఎస్సార్ 14వ వర్ధంతిని శనివారం నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఎంపీ మోపిదేవి మాట్లాడారు. మహా నేత వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. వైఎస్ఆర్ విగ్రహనికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు ఇంకోల్లు రామకృష్ణ, చింతల పవన్‌కుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి నిజాంపట్నం కోటేశ్వరావు, మెంబరు కంచర్ల సజ్జనరావు, నాయకులు పాల్గొన్నారు.

■ **పిట్టలవానిపాలెం:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతిని మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి కొత్తపాలెం గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి ఆ పార్టీ నాయకుడు గాదె మధుసూదన్‌రెడ్డి పూలదండలు వేసి, నివాళులర్పించారు. 2024 ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్ సీపీ కైవసం చేసుకుని, రెండవ సారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు డేగల రవిరెడ్డి, కుంచల వీరరాఘవరెడ్డి, దోమ నాగేశ్వరరెడ్డి, గోవతోటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

■ **రేపల్లె:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు రేపల్లె పట్టణ, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలు వేసి, ఘన నివాళులర్పించారు. రేపల్లె, నగరంలో అన్న సంతర్పణ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. సంక్షేమ, అభివృద్ధి పాలన ప్రజలకు అందించిన వైఎస్సార్ దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి, స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజలకు ఏది అవసరమో గ్రహించి, పథకాలను ప్రవేశపెట్టిన మహనీలు రాజన్న.. ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. రైతులకు, డ్వాక్రా మహిళలకు పావల వడ్డీ రుణాలు అందించటం, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్సుమెంట్, సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన, సాగు కాలువల ఆధునికీకరణ, 108, 104 సర్వీసులను అందించి మహానేత రాజన్న ప్రజల్లో దేవునిగా మిగిలిపోయారన్నారు. వైఎస్సార్ ఆశయాలను పుణికిపుచ్చుకున్న ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సంక్షేమ పాలనను తిరిగి రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. అనంతరం రాజ్యలక్ష్మి థియేటర్ సెంటరులో పేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, రూరల్ కన్వీనర్లు గడ్డం రాధాకృష్ణమూర్తి, గాదె వెంకయ్యబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ, వైస్ చైర్మన్‌లు తూనుగుంట్ల కాశీవిశ్వనాథగుప్త, గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ సుభానీ, పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్

కొల్లూరు: స్థానిక పోలీసు స్టేషన్ వద్దనున్న వైఎస్సార్ విగ్రహానికి కొల్లూరు జెడ్పీటీసీ చొప్పర సుబ్బారావు, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ, వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో బడుగు, బలహీన వర్గాలతో పాటు, ఉన్నత వర్గాలకు చెందిన ప్రజలకు మేలు చేకూరిందన్నారు. దోనేపూడి, క్రాప, అనంతవరం, ఈపూరు, చిలుమూరు, ఈపూరులంక, పోతార్లంక గ్రామాలలోని వైఎస్సార్ విగ్రహాలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేచి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బావిరెడ్డి వెంకట్రామయ్య, బుల్లా నవరత్నం, సర్పంచి సూరపనేని వెంకటేశ్వరరావు, ఈపూరు, గాజుల్లంక సొసైటీ బ్యాంక్ చైర్మన్‌లు సూర్యదేవర రామకృష్ణ, తూము నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు అయిలా సుబ్బారావు, పాల్గొన్నారు.

ప్రతి హృదయం ఆరాధించే గొప్ప వ్యక్తిత్వం వైఎస్సార్‌ది

బాపట్ల: ప్రతి హృదయం ఆరాధించే గొప్ప వ్యక్తిత్వం కలిగిన మహోన్నతమైన వ్యక్తి డాక్టరు వైఎస్ రాజశేఖరరెడ్డి అని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టరు వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శనివారం బాపట్లలోని మహా నేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తిగా వైఎస్సార్ చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. తనకు మహానేత డాక్టరు రాజశేఖర్‌రెడ్డితో మంచి సత్సంబంధాలు ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలపై ఆయన వ్యవహరించే తీరు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తండ్రిని మించిన తనయుడిగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేపడుతూ ముందుకు దూసుకుపోతున్నారని కొనియాడారు. వైఎస్సార్‌సీపీ మండలా అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, నాయకులు గవిని కృష్ణమూర్తి, చింతల రాజశేఖర్, చేజర్లనారాయణరెడ్డి, కాగిత యజ్రయ్య, పీటా వేణుగోపాల్, షేక్.సయ్యద్ పీర్,ఇ నగలూరి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

■ **బాపట్ల అర్బన్:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి వర్ధంతి స్టువర్టుపురంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు చిన్న పోతుల హరిబాబు ఆధ్వర్యంలో జరిగింది. రైల్వే గేట్ పక్కన ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 250 మంది వృద్ధులు, గురుకులం విద్యార్థులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

■ **వలివేరు(వేమూరు):** చుండూరు మండలంలోని వలివేరు గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మాజీ మండలాధ్యక్షుడు గాదె శివరామ కృష్ణా రెడ్డి, సర్పంచ్ పందిపాటి ఏసోబు, ఎంపీటీసీ అమర్తలూరు ప్రవీణ కుమార్, సీహెచ్ దేవేంద్ర రెడ్డి, అరమళ్ల వంశీకృష్ణా రెడ్డి, ఈమని వీరా రెడ్డి నివాళులర్పించారు.



డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బాటప్ల నేతలు



పేటేరులో వైఎస్సార్ విగ్రహానికి నేతల నివాళి



నగరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ



కొల్లూరులో వైఎస్సార్ విగ్రహానికి ఘన నివాళులు

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి

బాపట్ల: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైఎస్సార్ సీపీ నాయకులు గాదె మధుసూదనరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం బాపట్ల పట్టణంలో ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ వైఎస్సార్ పాలనలో బాపట్ల నియోజకవర్గం అభివృద్ధికి నిధులు భారీగా విడుదల చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అల్లం గోపీకృష్ణ, గిరిజారాణి, తాండ్ర సాంబశివరావు, యారం వనజ ఉన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న గాదె మధుసూదనరెడ్డి